'గృహలక్ష్మి' బిల్లులు మంజూరు చేయాలి

■ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ■ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

వినతిపత్రం అందిస్తున్న ధర్మారెడ్డి

పరకాల, జనవరి 4 : గృహలక్ష్మీ పథకంలో ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు గురువారం వినతిపత్రం అందించారు. గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ.. గృహలక్ష్మి లబ్ధిదారులు తమ పాత ఇండ్లను కూల్చేసి కొత్త ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారని, వీరందరూ అర్హులేనని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎంపిక చేశారని, ప్రభుత్వం మారడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని అందులో పేర్కొన్నారు.

ఆర్టీసీ అద్దె బస్సుల సమ్మె వాయిదా

హనుమకొండ చౌరస్తా, జనవరి 4 : ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులు నిర్వహించతలపెట్టిన సమ్మెను వాయిదా వేస్తున్నట్లు ఆ సంఘం వరంగల్ రీజినల్ అధ్యక్షుడు మరిపెల్లి రామిరెడ్డి తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అద్దె బస్సులను యథావిధిగా నడపనున్నట్లు తెలిపారు.

ఇద్దరు రేషన్ డీలర్లపై కేసు

ఆత్మకూరు, జనవరి 4 : మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి ఇద్దరు రేషన్ షాపు డీలర్లు అర్షం రాజమౌళి (షాపు నంబర్ 2161009), ఏ రమాదేవి(షాపు నంబర్ 2161008)ని సస్పెండ్ చేసినట్లు తహసీల్దార్ సురేశ్‌కుమార్ గురువారం తెలిపారు. వీరిపై ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇతర డీలర్లకు ఈ షాపుల అదనపు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలా వరంగల్, జనవరి 4: వచ్చే పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్‌తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. సమీక్షలో ఏసీపీలు పుప్పాల తిరుమల్, బోనాల కిషన్, సతీశ్‌బాబు, జితేందర్‌రెడ్డి, రఘు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, తహసీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

భూసేకరణకు చర్యలు చేపట్టాలి

జిల్లాలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు వాసుచంద్ర, కృష్ణవేణి, అధికారులతో ఆమె భూసేకరణ సమస్యలపై సమీక్షించారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య

ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే నాణ్యమైన, గుణాత్మక విద్య అందుతుందని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ తన చాంబర్ 5వ తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తుల స్వీకరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గురుకులాల సమన్వయ అధికారి సమ్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, సూపరింటెండెంట్ సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరు రోజుల్లో 2,00,353 దరఖాస్తులు

హనుమకొండ, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు రోజుల్లో 2,00,353 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు మరో రెండు రోజులే మిగిలి ఉన్నదని, ప్రజలందరూ దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ర్యాపిడో బైకిస్టుకు సైబర్ మోసగాడు కుచ్చుటోపీ

■ రూ.24 వేలకు టోకరా ■ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

సుబేదారి, జనవరి 4 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ర్యాపిడో బైకిస్టుకు సైబర్ మోసగాడు కుచ్చుటోపీ పెట్టాడు. లేబర్‌కాలనీకి చెందిన బొంత కుమార్ ర్యాపిడో బైక్ నడుపుతున్నాడు. గురువారం ఓ వ్యక్తి కుమార్‌కు ఫోన్ చేసి తన భార్య హాస్పిటల్‌లో ఉందని, అర్జెంట్‌గా డబ్బులు పంపాలని, తాను మళ్లీ డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తానని చెప్పి సెల్ నంబర్ పంపించాడు. దీంతో ర్యాపిడో బైకిస్ట్ రూ.24 వేలు ఫోన్ పే చేయగా, సైబర్ మోసగాడు నంబర్ బ్లాక్ చేశాడు. మోసపోయానని తెలుసుకొని బాధితుడు కుమార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'పెండింగ్ మెస్ బిల్లులు విడుదల చేయాలి'

హనుమకొండ, జనవరి 4 : హాస్టల్ విద్యార్థుల పెండింగ్ మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కేయూ విద్యార్థి, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ కోరారు. గురువారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జస్వంత్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, the undersigned VANAM KALAVATHI (New Name), previously called VANAM KALAVATI (Old Name), residing at H.No. 10-9-95/A, Girmajipeta, Warangal City & Dist.- 506002, T.S., and solemnly declare.
NTW-13596

CHANGE OF NAME
★I, PENDEM SAVITRI, R/o. 4-77, LIC Colony, Vidyaranyapuri, Warangal-506 009, T.S. Changed My Name as PONNALA SAVITHRI, W/o. Ponnala Shyamsunder.
NT-319318

అమ్మబడును
★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403

WANTED HOSPITAL STAFF
★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12pm to 2pm.
NTW-0334

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పేదల మేలు కోసమే ప్రజాపాలన

■ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం
■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్
■ పెంచికలపేటలో అభయహస్తం దరఖాస్తుల పరిశీలన

దరఖాస్తు ఫారాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఆత్మకూరు, జనవరి 4 : పేదల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం పెంచికలపేట గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులను ఎమ్మెల్యే కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యమన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 48గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం లిమిట్‌ను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామన్నారు. గ్రామాల్లో కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు.

100 శాతం పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయహస్తం దరఖాస్తులు స్వీకరించడం100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి రామిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీపీ మార్క సుమలత, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కొరె లలిత పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

దామెర : దుర్గంపేటలోని అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసి దరఖాస్తులను పరిశీలించారు. కాగా, ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గండు రామకృష్ణ గృహలక్ష్మి, దళితబంధు పథకాలను కొనసాగించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రాంరెడ్డి, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, ఏపీవో శారద, సర్పంచ్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే

పరకాల : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే రేవూరి అన్నారు. పట్టణంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన 21,22వ వార్డుల ప్రజాపాలన సభలో పాల్గొన్నారు.

జరిమానా

సుబేదారి, జనవరి 4 : హనుమకొండ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 18 మందికి రూ.28,500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు.

బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

పరకాల, జనవరి 4 : అనారోగ్య సమస్యలతో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుర్రాల సుగుణ (75)కు గుండె సంబంధిత ఆపరేషన్ జరిగింది. కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. దీంతో జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. కుమారుడు గుర్రాల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

దివ్యాంగులకు ఉచిత ఓపీ

హనుమకొండ, జనవరి 4 : హనుమకొండ బాలసముద్రంలో దివ్యాంగ పిల్లల ఆసమ్ డుడుల్స్ క్లినిక్ (పిల్లల రీహాబిటేషన్ సెంటర్)లో ఈ నెల 10 వరకు ఉచితంగా ఓపీ చూడనున్నట్లు డాక్టర్లు అంకూకుమార్, లీనా తెలిపారు. 15 సంవత్సరాల్లోపు పిల్లల ఎదుగుదలలో ఎలాంటి లోపం ఉన్న వారికి నిపుణులతో చికిత్స చేయిస్తామన్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్టు

వివరాలు వెల్లడించిన ఏసీపీ సతీశ్

పర్వతగిరి, డిసెంబర్ 4: ముంజాలకుంట శివారు జోగ్యాతండాకు చెందిన మహిళపై హత్యాయత్నం చేసిన నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు మామునూరు ఏసీపీ సతీశ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన వివరాలు వెల్లడించారు. జోగ్యాతండాకు చెందిన బానోత్ మిట్టు అన్న కూతురి వివాహం ఐదేళ్ల క్రితం కేసముద్రం మండలం కోమటితండాకు చెందిన బదావత్ మోహన్‌తో జరిగింది. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. బాధితురాలు జోగ్యాతండాలోనే తన తల్లితో కలిసి ఉంటున్నది. ఆమె హైదరాబాద్‌లో ఉన్న సమయంలో నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లికి చెందిన కణుకుల యాకూబ్‌రెడ్డితో చనువుగా ఉండేది. అనంతరం ఇద్దరి మధ్య గొడవలు రావడంతో ఆమె యాకూబ్‌రెడ్డిని కలవడం మానేసింది. అతడు మాత్రం అప్పుడప్పుడు తండాకు వచ్చి ఆమెతో గొడవపడి వెళ్లి పోయేవాడు. గత డిసెంబర్ 31న బాధితురాలు తన బాబుతో కలిసి స్కూటీపై పర్వతగిరికి వచ్చి వెళ్తుండగా యాకూబ్ రెడ్డి వారిని అడ్డుకొని ఆమె తలపై కర్రతో కొట్టి గాయపరిచాడు. తన ఆటోలో ఉన్న ఇనుప జాకీతో బాధితురాలి తల, ఇతర శరీర భాగాలపై విచక్షణారహితంగా కొట్టాడు. పీఎస్‌లో కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం గురువారం యాకూబ్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు. సమావేశంలో పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సై వీరభద్రారావు పాల్గొన్నారు.

చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక సాహిత్య పురస్కారం

పోచమ్మమైదాన్, జనవరి 4: విశిష్టాద్వైత సాహిత్యానికి చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక సాహిత్య పురస్కారం ప్రదానం చేయనున్నట్లు శ్రీలేఖ సాహితీ వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరంగస్వామి తెలిపారు. విశిష్టాద్వైత సాహిత్య గ్రంథాలకు మాత్రమే పురస్కారం అందజేస్తామని, పద్య కావ్యాలు, వ్యాస సంపుటాలు పంపవచ్చని, అనువాదాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. రచయితలు ఫిబ్రవరి 29 వరకు పరిశీలన కోసం నాలుగు ప్రతులను డాక్టర్ టీ శ్రీరంగస్వామి, శ్రీలేఖ సాహితీ అధ్యక్షుడు, ఇంటి నంబర్ 27-14-53, లిటిల్ సోల్జర్స్ స్కూల్ లేన్, ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా హసన్‌పర్తి, జిల్లా హనుమకొండ జిల్లా అడ్రస్‌కు పంపించాలని సూచించారు. వివరాలకు 9949857955 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కోటలో తాగునీటి కష్టాలు

ఖిలావరంగల్, జనవరి 4: ఖిలావరంగల్‌లో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గత ప్రభుత్వం వేసవి కాలంలోనూ రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా చేసేదని స్థానికులు చెబుతున్నారు. కానీ, ఇప్పుడు ఐదు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, హమాలీలు, భవన నిర్మాణరంగ కార్మికులు ఎక్కువగా ఉన్నారు. వీరంతా ఉదయం పనులకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకుంటారు. కానీ, బల్దియా అధికారులు నీటి సరఫరాను మధ్యాహ్నం లేదా రాత్రి చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

బధిరులకు సేవ చేయాలి

న్యూశాయంపేట, జనవరి 4 : బధిరులకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లేనని టీటీడీ డీఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ నిట్ వద్ద వెంకటేశ్వర బధిరుల పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించి సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సమ్మ ఉన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ బాధ్యులు

పద్మశాలి సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

న్యూశాయంపేట, జనవరి 4 : గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేట పద్మశాలి సేవా సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు దేవులపల్లి జానకీరాములు, గుండు సదానందం, చందనాల సదానందం, కొడెం సతీశ్, సంపత్, మురళీకృష్ణ, వలుపదాసు శ్యాం, గుజ్జేటి రమేశ్, మహేశ్, రాజు, నాగరాజు, రవి, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

హనుమకొండ, జనవరి 4 : హనుమకొండ జడ్పీ కార్యాలయంలో గురువారం లూయీ బ్రెయిలీ జయంతిని రాష్ట్ర అంధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 20 మంది అంధ ఉద్యోగ, ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. అనంతరం బ్రెయిలీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, జిల్లా సంక్షేమాధికారి మధురిమ, ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, ప్రమోద దవాఖాన డైరెక్టర్ వెంకటరామ్‌రెడ్డి, రాష్ట్ర అంధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షుడు వైఎన్ఆర్ కృష్ణ, కోశాధికారి శ్రీను, అసోసియేట్ అధ్యక్షుడు రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కార్తీక్, సంయుక్త కార్యదర్శి కమల పాల్గొన్నారు.

పోచమ్మమైదాన్‌లో..

పోచమ్మమైదాన్ : లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా వరంగల్ ఆటోనగర్‌లోని లూయీస్ ఆదర్శ అంధుల పాఠశాలలో గురువారం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ అనితారెడ్డి మాట్లాడుతూ అంధులు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. నేరెళ్ల శోభావతి, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఫాదర్ జెరోం, రాజ్‌కుమార్, పరమేశ్, మణికంఠ, మానస, హైమావతి, నరేందర్, కల్యాణ్ పాల్గొన్నారు.

అంధ ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేస్తున్న అదనపు కలెక్టర్

ఎగ్జిబిట్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ముగిసిన ఇగ్నెట్ ఫెస్ట్ 2023-24

వరంగల్ చౌరస్తా, జనవరి 4: పంచేకొద్దీ పెరిగేది విజ్ఞానం మాత్రమేనని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, భగీరథ్ అన్నారు. వరంగల్, కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ డీఎస్ వెంకన్న పర్యవేక్షణలో యాకుబ్‌పురలోని గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల ఇగ్నెట్ ఫెస్ట్ 2023-24 సైన్స్ ఫెయిర్ గురువారం ముగిసింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. మనిషి నిత్య జీవితం పూర్తిగా సైన్స్‌పై ఆధారపడి ఉందని, మనం చేసే ప్రతి పని వెనక ఎంతో సైన్స్ దాగి ఉందని వివరించారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ఎగ్జిబిట్లకు బహుమతులు అందజేశారు.

చెన్నారావుపేట : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దొంతి

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు : దొంతి

చెన్నారావుపేట/ఖానాపురం/నల్లబెల్లి, జనవరి 4: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలంలోని లింగాపురంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తప్పెట రమేశ్, తహసీల్దార్ ఫణికుమార్, ప్రత్యేక అధికారి బాలకృష్ణ పాల్గొన్నారు. ఖానాపురం మండల కేంద్రంతోపాటు ధర్మారావుపేటలో జరిగిన ప్రజాపాలనలో ఎమ్మెల్యే పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఏవో శ్రీనివాస్, సర్పంచ్ చిరంజీవి పాల్గొన్నారు. నల్లబెల్లి మండలంలోని రేలకుంట, శనిగరంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ రాజేశ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో కూచన ప్రకాశ్, సర్పంచ్ రత్నాకర్‌రావు, ఖానాపూర్ మాజీ ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు.


వర్ధన్నపేట : దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట, జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందొద్దని, అర్హులకు తప్పకుండా సంక్షేమ ఫలాలు అందుతాయని భరోసా ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే నోట్ బుక్స్, పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జోనా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

7 నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

కరీమాబాద్, జనవరి 4: కాకతీయ ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) తెలంగాణ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు కరీమాబాద్‌లోని రామస్వామి గుడి మైదానం సిద్ధమవుతున్నది. ఈ నెల 7న పోటీలను ప్రారంభించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. క్లాసిక్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో కేపీఎల్ పేరుతో 13 ఏళ్లుగా పోటీలు నిర్వహిస్తున్నారు. సుమారు 20 రోజులపాటు జరుగున్న ఈ పోటీల్లో ప్రతి మ్యాచ్‌లోనూ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక బహుమతి ఇస్తామని క్లాసిక్ క్రికెట్ క్లబ్ చైర్మన్ అక్తర్ తెలిపారు.

ప్రతి స్టేషన్‌లో సలహా కమిటీ ఏర్పాటు

ఏసీపీకి కమిటీ పత్రాలు అందిస్తున్న సభ్యులు

పోచమ్మమైదాన్, జనవరి 4 : నగరంలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో వృద్ధుల సలహా కమిటీ ఏర్పాటుకు సంబంధించిన పత్రాలను మట్టెవాడ ఏసీపీ బోనాల కిషన్‌కు సీనియర్ సిటిజన్స్ వరంగల్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు గురువారం అందజేశారు. వరంగల్ నగరంలోని వృద్ధులు, కుటుంబపరమైన సమస్యలను పరిష్కరించేందుకు మట్టెవాడ, ఇంతెజార్‌గంజ్, మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌తో పాటు 2007 చట్టం అనుసరించి ప్రతి స్టేషన్ పరిధిలో కమిటీ ఏర్పాటును వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు, వృద్ధులను పోషించే బాధ్యత కుటుంబ సభ్యులపై ఉంటుందన్నారు. ముఖ్యంగా కొడుకు, కోడలుపై ఈ బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. వారిని గౌరవంగా చూసుకోవాలని, ఇబ్బందులకు గురిచేసినా, వేధించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ కమిటీలు పని చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, కందుల గోవర్ధన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, రాజమౌళి పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

వర్ధన్నపేట, జనవరి 4: చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగి మృతి చెందిన ఘటన దమ్మన్నపేటలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. బెజ్జం వెంకటనర్సయ్య(58) బుధవారం గ్రామ సమీపంలోని చెరువులోకి చేపల వేటకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు గురువారం ఉదయం చెరువులో వెతకడంతో వెంకటనర్సయ్య శవమై కనిపించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తహసీల్దార